శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## హామీలను అమలుచేయని ప్రధానికి రాష్ట్రంలో పర్యటించే హక్కులేదు



-ప్రధాని పర్యటనకు నిరసనగా 11న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

-టెండర్లను రద్దుచేసి ఏపీజెన్‌కోను ప్రభుత్వంలోనే కొనసాగించాలి

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వెల్లడి

**నెల్లూరు,నవంబరు8 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర విభజనలో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రాను ఆదుకునేందుకు ఇచ్చిన విభజన హామీలను ప్రదాని నరేం ద్రమోదీ అమలు చేయకుండా ప్రజలను వంచించారని, అటువంటి వారికి రాష్ట్రంలో పర్యటించే నైతికహక్కు లేదని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్ధికంగా రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిన ఆంధ్రాకు విభజన హామీల్లో భాగంగా ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, ప్రత్యేక యూనివర్శిటీలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఆర్ధికనష్టం భర్తీ ,విశాఖ ఉకు z ప్రైవేటీకరణ తదితర అంశాలను అమలు చేయకుండా బిజేపి ప్రభుత్వం ప్రజలను మోసగించిందన్నారు. దీనిని నిలదీని మాట్లాడకుండా కేసులకు భయపని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా మంత్రులు మీనమేషాలు లెక్కిస్తు ప్రజల ఆంక్షాలకు బిజేపి కాళ్లదగ్గర పెట్టారని ఎద్దేవా చేశారు. వైకాపా నాయకులకు ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ఏహామీ అమలు కాకుండా చేస్తున్న ప్రధాని నరేంద్ర మెదీ విశాఖపర్యటన సందర్భంగా ఈనెల 11న తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళణ కార్యక్రమాలు చేపడుతామని స్పష్టంచేశారు. లాభాల బాటలో నడుస్తున్న ఏపీజెన్‌కో ప్రయివేటీకరణ టెండర్లను తక్షణం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. టెండర్లను రద్దుచేయటంతో పాటూ జెన్‌కోను ప్రభుత్వంలోనే కొనసాగేలా చేయ్యాలని కోరారు. అనేక నెలలుగా జెన్‌కో ప్లాంట్ వద్ద కార్మికులు, అధికారులు ఆందోళణ చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమని ప్రజాస్వామన్యానికి ఇది మాయని మచ్చ అన్నారు. త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగతున్న నేపద్యంలో జిల్లాస్థాయి అధికారులు, ఉనతాధికారులు పూర్తిగా ప్రభుత్వానికి తోత్తులుగా వ్యవహరించారని ఆరోపించారు. భారీగా నకిలీ ఓట్లు నమెదు చేసుకునేందుకు అధికారులు సహకరించారని వీరిని గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఎందరో పోరాట యోదుల బలిదానాల నడుమ ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించాలనుకోవంటం రాష్ట్ర గౌరవాన్ని తాకట్టుపెట్టమేనని దీనిని వెంటనే ఉపసంహరించాలనికోరు. ఈనెల 11న నిర్వహించ తలపెట్టిన ఆందోళనల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## కూలీల సంఖ్య పెంచండి



**నెల్లూరు అర్బన్, నవంబరు 8, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు హాజరు అవుతున్న కూలీల సంఖ్యను రోజురోజుకు పెంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డ్వామా పీడీ వెంకటరావు మండల సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం డ్వామా కార్యాలయం నుంచి క్లస్టర్ ఏపీడీలు, వివిధ మండలాల ఏపీవోలు, టీఏ, ఈసీలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి రోజూ 60 వేల మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి పనులకు హాజరు కావాల్సిందిగా ఆయా కూలీలను దృష్టి సారించాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎన్ఎంఎంఎస్ ప్రక్రియను ప్రతిష్టంగా అమలు చేయాలని తెలిపారు.

## అడవిలో శివాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**వెంకటాచలం, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొలగమూడి రోడ్డు వద్ద ఉన్న దుర్గా భవాని సమేత అభయ లింగేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్థన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అడవిలో శివాలయాన్ని కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శివ లింగానికి పాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం గల ఆలయం ఇప్పుడిప్పుడే ప్రజాదరణ పొందుతుందని, అటవీ ప్రాంతంలో స్వామి నిలిచినందు వలన ఇక్కడ అనేక వ్యయప్రయాసాలతో కమిటీ సభ్యులు ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అన్ని అనుమతులు పొంది ఈ ప్రాంతాన్ని నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తొలుత మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ట్రస్టు చైర్మన్ కొట్టే రామ్మూర్తి, వైస్ చైర్మన్ శీనయ్య, సభ్యులు నాగిరెడ్డి, జగదీశ్వరరావు, చిరంజీవి, వెంకటసుమన్, రవికుమార్, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, దుబ్బగుంట వెంకటేశ్వర్లు, కుంకాల ఏడుకొండలు,



మోహన్‌నాయుడు, భాస్కర్‌నాయుడు, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జైన్ సంస్కృతీ సాంప్రదాయాలు విశిష్టం...**

జైన్ మతస్థులు చాలా విశిష్టత కలిగిన వారని, సమాజంలో తమ పని తాము చేసుకుంటూ నిరంతరం సంస్కృతీ సాంప్రదాయాలు మరచిపోరని



మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కాకుటూరు వద్ద ఉన్న మహావీర జైన్ మందిరాన్ని మంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి మహావీర జైన్ టెంపులు అర్చకులు ప్రత్యేక పూజలు ఎనిర్వహించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జైనుల జీవన విధానం, సంస్కృతీ సాంప్రదాయాలు చాలా గొప్పవని వ్యాపారం చేసుకుంటూ సంతోషంగా జీవనం సాగిస్తారన్నారు. సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం హర్షించదగనీయమన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నెల్లూరు ప్రజలను కలుపుకుంటూ సమాజంలో ఐకమత్యం పెంపొందించేలా జీవిస్తారన్నారు. .జైనులకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు తాను అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. జైనులు పాదయాత్ర సమయంలో రక్షణకు షెల్టరును ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో చర్చించి షెల్టర్ ఏర్పాటు చేసుందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జైన్ టెంపుల్ సభ్యులు జైన్ నరేంద్ర, ఫారాస్మల్ జైన్, శాంతిలాల్ జైన్, బావర్‌లాల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించటం అభినందనీయం




**నెల్లూరు,నవంబరు8 ప్రభాతవార్త-విద్య** ప్రతిభచూపుతున్న క్రీడాకారులను ప్రోత్సహిచంటం అభినందీయమని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ చూపిన అనీష్‌డానీని సింహపురి స్పోర్ట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యంలో మంగళవారం నగరంలోని స్ధానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణలంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతిభచూపిన క్రీడాకారులను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. జిల్లాలో క్రీడాప్రోత్సకులు ఉండటం అభినందీయమన్న ఆయన జిల్లాకు చెందిన అనీష్ డానీ అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవటం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్న ఆయన ఇందులో భాగంగానే గ్రామ, సచివాలయాల పరిధిలో స్పోర్ట్స్ క్లబ్‌లను ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా రాష్ట్రకార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతు జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధికి ముక్కాల ద్వారకానాద్ చేస్నున్న కృషి అభినందనీయమన్నారు. క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించటంతోపాటూ ఆర్ధికప్రోత్సాహన్ని అందించటం గర్వకారణమని, క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేలా చేయటం ప్రశంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల మాట్లాడుతు క్రీడాకారుల పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జిల్లాలోని క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెలుతున్నామన్నారు. 15 సంవత్సరాల నెల్లూరు క్రీడాకారుడు అండర్-15లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చుకోవటం జిల్లాకే గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా అనిష్‌డ్యానీని ఘనంగా తస్కరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌కోచ్ యతిరాజ్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సహయ కార్యదర్శి మద్దిపాటి ప్రసాదరావు, కోశాధికారి శ్రీకాంత్, సభ్యులు రామ్మోహనరావు, తాళ్లపాక ప్రసాద్, కోచ్ వెంకటేష్‌లు పాల్గొన్నారు.



చంద్రగ్రహణం సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆలయాలు మూతపడ్డాయి. మంగళవారం ఉదయాన్నే ఆలయాలు మూసివేశారు. చంద్రగ్రహణం 2.40కి ప్రారంభమై 6.19 గంటలకు విడవడంతో కొన్ని ఆలయాల్లో సాయంత్రం సంప్రోక్షణ చేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. జిల్లాలోనూ చంద్రగ్రహణ దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. ఆ దృశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి

## చిన్న వయసులోనే బహుముఖ ప్రజ్ఞాశాలి చిన్నారి సువర్ణిక



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త** 2వ తరగతి చదువుతూ ఆరు సంవత్సరాలు వయసు కల్గిన పచ్చిపులుసు సువర్ణిక అంతర్జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం కావలికి గర్వకారణమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. అంతర్జాతీయ అవార్డు అందుకున్న సువర్ణికను మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ప్రతాప్‌కుమార్‌రెడ్డి అక్కున చేర్చుకొని ఆ చిన్నారి మేధస్సును పరిశీలించి అభినందించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు నిర్వహించిన పోటీ పరీక్షలలో నలంద టాలెంట్ పాఠశాల విద్యార్ధిని పి.సువర్ణిక విజయం సాధించడంతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారి సువర్ణిక వివిధ స్థాయిలలో రికార్డులు సాధించడం 'పిట్ట కొంచెం కూత ఘనం' అన్నట్లుగా వుందని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అతి చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభను చాటిచెబుతున్న సువర్ణిక భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యం.డి.మజహర్ మాట్లాడుతూ తాము స్థాపించిన నలంద విద్యాసంస్థలలో విద్యార్థుల్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామన్నారు. వారిలో దాగి వున్న ప్రతిభను వెలుగులోకి తెస్తున్నామన్నారు. తమ విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థానాలలో వున్నారన్నారు. డైరెక్టర్ యం.డి.వసీమ్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించడమే నలంద విద్యాసంస్థల ధ్యేయమన్నారు. తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సువర్ణిక అంతర్జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం గర్వకారణంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫహీమ్, ప్రిన్సిపాల్ సయ్యద్ మెహర్‌తాజ్, సువర్ణిక తల్లి పచ్చిపులుసు కళ్యాణి, తండ్రి శ్రీనివాసులు పాల్గొన్నారు. సువర్ణిక తల్లిదండ్రులను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**వింజమూరు,నవంబర్8,ప్రభాతవార్త:** వింజమూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రానికి వెళ్ళేందుకు ప్రధాన రహదారినుండి కేంద్రం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి మంగళవారం కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు శంఖుస్థాపన గావించారు. ఈసందర్భంగా కలెక్టర్ , ఎమ్మెల్యేలు మొక్కలను నాటారు. అనంతరం కమ్యునిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఎక్స్‌రే రూమ్, ల్యాబ్, ప్రసూతీ వార్డు , డెంటల్ వార్డు, జనరల్ వార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి, ఒకవైపు పాఠశాలలు, మరోవైపు వైద్యశాలల్లో మౌళికసదుపాయాలను కల్పిస్తున్నా రన్నారు . ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. జిల్లాలోని ప్రధాన ప్రభుత్వాసుపత్రుల్లో దాదాపు 50కోట్ల రూపాయలతో సిహెచ్‌సిలు, ఏరియా ఆరోగ్య కేంద్రాల్లో 70కోట్ల రూపాయలతో అభివృద్ధిపనులు చేపడుతున్నారన్నారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సిల్లోను, సబ్‌సెంటర్ల్లోను అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలోని 27 కొత్త పిహెచ్‌సిలకు నూతన భవనాలు మంజూరు చేశారని నిర్మాణపనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యులు గ్రామాల్లో ఉండి అత్యవసర సేవలు అందించాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నా యన్నారు. సుస్థిర అభివృద్ధి సూచికలో నెల్లూరు ముందంజలో ఉందన్నారు. హెల్త్ ఇండికేటర్స్‌లో



కూడా ముందుందన్నారు. గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో 13కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో అసవరమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యపరికాలను అందించామన్నారు. వెనుకబడిన మెట్టప్రాంతాలైన వింజమూరు, ఉదయగిరి సిహెచ్‌సిల్లో అవసరమైన వైద్యపరికరాలతోపాటు వైద్యసిబ్బందిని కూడా నియమించామన్నారు .ఈరెండు ఆసుపత్రులు ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్యసేవలు పూర్తిస్థాయిలో ఆరోగ్యశ్రీ పరిధిలోకి తేవాలని వైద్యులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్స్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నార న్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రజలకు మెరుగైన సేవలందేలా కృషి చేస్తే నేడు తనయుడు జగన్మోహన్‌రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా పేరు తెచ్చుకున్నాడన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. వెనుకబడిన నియోజకవర్గమైన ఉదయగిరి అభివృద్ధికి అధికార యంత్రాంగం తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అందులో భాగంగా సిహెచ్‌సి కి సిసి రోడ్డు కావాలని కలెక్టర్‌ను కోరగా ఆయన ప్రత్యేక శ్రద్ధతో 50లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం అభినందనీయ మన్నారు. ఇలాంటి అధికారులుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్‌డిఒ శీనానయక్, డిసిహెచ్ రమేష్‌నాథ్, ఎపిఎంఎస్ ఐడిసి ఇఇ విజయభాస్కర్, సెట్నల్ సిఇఒ పుల్లయ్య, ఎంపిపి ఇనగనూరు మోహన్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి , మాజీ కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి,ఎంపిడిఒ స్వరూపరాణి, సిహెచ్‌సి డిడిఒ శ్వేత, ఎంపిటిసి సభ్యులు పల్లా పురుషోత్తం, నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, బండి కృష్ణారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి , మిడదాల రాజారెడ్డి, నీలం సంజీవరెడ్డి, మద్దూరి బాలకృష్ణ, ఆనంగి శ్రీనివాసులు, పల్లా మధు, ఎనిమిరెడ్డి కొండలరావ్, రావూరి పెంచలరెడ్డి, మండల ఉప కన్వీనర్ మద్దూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సోషల్‌మీడియా కోకన్వీనర్‌లు లెక్కల సుధాకర్‌రెడ్డి, అంకినపల్లి నర్శింహారెడ్డి , భోజనపు గోపి, సర్పంచ్ రొడ్డా వెంగమ్మ, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య , నాయకులు వాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఇది పేదవాడి ప్రభుత్వం

**మనుబోలు, నవంబరు 8 ప్రభాతవార్త** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పేదవాడికి అండగా గడపగడపకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. స్థానిక కోదండరామపురంలో సచివాలయం బిట్-2 పరిధిలో గడపగడపకు మూడో రోజు కార్యక్రమంలో మంగళవారం సాయంత్రం కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రజల అవసరాలను తెలుసుకోవడం ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు సంబంధం లేకుండా ప్రజల అవసరాలను గుర్తించి చేయడానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని తెలిపారు. గతంలో ప్రజలు ప్రభుత్వాధికారుల దగ్గరకు వెళ్లి పనులు చేయించుకోవడం సహజంగా జరిగే ప్రక్రియ అని ఇందుకు భిన్నంగా పారదర్శకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలకు అండగా పనులు చేస్తున్నారని కాకాణి తెలిపారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం సాయంత్రం



కోదండరామపురం చంద్రమౌళినగర్ గిరిజన కాలనీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు హరగోపాల్‌రెడ్డి, చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డిలు ఘనస్వాగతం పలికారు. వైఎస్ఆర్ పార్టీ అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ నివాసంలో మంత్రికి టీబ్రేక్ ఇచ్చారు. పిడువూరు రోడ్డులో ముంగర విజయభాస్కర్‌రెడ్డి నివాసంలో ముంగర రవీంద్రరెడ్డి, సూరపనేని కిషోర్‌నాయుడుల ఆధ్వర్యంలో మంత్రికి అపూర్వ స్వాగతం లభించింది. అరుంధతీయవాడలో చలగల దశయ్య ఆధ్వర్యంలో అక్కడి యవత నీరాజనాలు పలికారు. మంత్రి రాకతో కోదండరామపురంలో పేలిన టపాసులు దీపావళిని మరిపించింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుధీర్, ఎంపిడివో గండవరం వెంకటేశ్వర్లు, డిఇ సూర్యచంద్రశేఖర్, పార్టీ నాయకులు దాసరి భాస్కర్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, వల్లూరు హర్షవర్ధన్‌రెడ్డి, గుండాల ఆదినారాయణ, సర్పంచ్‌లు బి.వేణు, చెముడుగుంట ఏడుకొండలు, మరుపూరు మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధమైన నీటి సరఫరాకు పర్యవేక్షణ



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 8, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా అందిస్తున్న మంచినీటి సరఫరా పరిశుద్ధంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ డి.హరిత ఆదేశించారు. కార్పొరేషన్‌కు సంబంధించి మహమ్మదాపురంలోని మంచినీటి శుద్ధి కేంద్రాన్ని అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. పెన్నా నది నుంచి నీటిని సేకరిస్తున్న కేంద్రంలోని 122 ఎంఎల్‌డి సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, ఇన్‌టేక్ వెల్‌ను పరిశీలించిన కమిషనర్ వివిధ విభాగాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి శుద్ధత ప్రమాణాలను వంద శాతం పాటించాలని, నగరానికి మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి శుద్ధతకు అవసరమైన క్లోరినైజేషన్, ఇతర పద్ధతులను క్రమం తప్పకుండా పాటించాలని కమిషనర్ ఆదేశించారు. నగరవ్యాప్తంగా వివిధ డివిజనులలో జరుగుతున్న వాటర్ ట్యాంకుల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి మంచినీటి సరఫరాను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూచించారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న కంపోస్టు యార్డులను పర్యావరణ పరిరక్షణ హితం కోసం వికేంద్రీకరణ జరిపే కార్యక్రమాలను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ తిరుమలరావు, ఈఈ అలీ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ రామస్వామిని సత్కరించిన శ్రీ సేవా సమితి మహిళలు



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త** కావలి డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ రామస్వామిని కావలి శ్రీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు, బిజెపి మహిళా నేత పద్మావతి శ్రీదేవి మంగళవారం ఘనంగా సత్కరించారు. వైద్యశాలకు ఆమె మహిళలతో వెళ్లి డాక్టర్‌ని దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కొవిడ్-19 సమయంలో డాక్టర్ రామస్వామి కరోనా బాధితులకు విశేష వైద్య సేవలందించి అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన సేవల్ని గుర్తించి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ బంగారు పతకాన్ని అందజేసి సత్కరించడం గర్వకారణమన్నారు. డాక్టర్ రామస్వామికి బంగారు పతక అవార్డు అందజేయడం కావలి, నెల్లూరు జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు. ఇంకా ఆయన ఎన్నో ఉత్తమ అవార్డులు, సత్కారాలు పొందాలని తెలిపారు. ఆమె వెంట డాక్టర్ సుష్మిత, డాక్టర్ వైష్ణవి, కార్యకర్తలు శేషమ్మ, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అండర్-19 వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలు

**ఉలవపాడు, నవంబరు 8, ప్రభాతవార్త** ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబరు 10వ తేదీన అండర్-19 వాలీబాల్ క్రీడాకారుల ఎంపికను ఉలవపాడు ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి మసనం ఆదినారాయణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2004 జనవరి ఒకటో తేదీ తర్వాత జన్మించిన విద్యార్థులు టెన్త్ మార్కుల జాబితా, ఆధార్ కార్డు ఒరిజనల్‌తో నవంబరు 10వ తేదీ ఉదయం 8గంటలకు ప్రభుత్వ కళాశాల వద్ద హాజరు కావాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరుగు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 పోటీలకు కార్యనిర్వాహక కార్యదర్శిగా మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరక్టర్ మసనం ఆదినారాయణరావును నియమించినట్లు డీఈఓ ఎస్‌వి సుబ్బారావు, ఆర్‌ఐఓ ఏ.సైమన్ విక్టర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## 16, 17తేదీల్లో వేడుకగా ఇజ్దీమా నిర్వహణ



**నెల్లూరురూరల్, నవంబరు8 ప్రభాతవార్త** నగరంలోని బట్వాడీపాళెం అరబిక్ కళాశాల్లో ఈనెల 16, 17తేదీల్లో ఇజ్దీమా కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహిస్తామని నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అరబిక్ కళాశాలను ఆయన సందర్శించి ముస్లిం పెద్దలతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాది మంది జరిపే ప్రార్థనలకు తన వంతు పూర్తి సహకారాని న్న అందిస్తానన్నారు. ఇజ్దీమా కార్యక్రమానికి పూర్తి సంఘీభవాన్ని ప్రకటించారు. ఈకార్యక్రమం సర్వ మానవులకు మేలు చేయగలదని అభిప్రాయపడ్డారు. ముస్లిం పెద్దల సలహాలు, సూచనల మేరకు ఏర్పాట్లు జరుగుతాయనాన్నరు. పోలీస్, కార్పోరేషన్, విద్యుత్ తదితర అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. మంచినీరు, బయోటాయ్‌లెట్స్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు భక్తులకు అందజేస్తామని హామి ఇచ్చారు. ముస్లిం మత పెద్దలు, అధికారులు, వైకాపా నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కండలేరులో 52.978 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),నవంబరు 8 ప్రభాతవార్త** మండలంలలో ని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయానికి 52.978 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల కండలేరు వరద కాలువద్వారా 1130 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వుండగా జళాశయం నుండి లోలెవల్ స్లూయిస్ నుండి 220క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 130 క్యూసెక్కుల నీరు, హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1400 క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 150 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1925 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.

## నియోజకవర్గ స్థాయిలో ఆటల పోటీలకు రాపూరు విద్యార్థులు



**రాపూరు, నవంబరు 8 ప్రభాతవార్త** వెంకటగిరి నియోజకవర్గ స్థాయి పాఠశాల విద్యా,క్రిడల పోటీలకు రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకుచెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ తెలిపారు. మంగళవారం వెంకటగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు జరిగిన ఈ ఎంపికలలో రాపూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఇందులో 17 సంవత్సరాల లోపు వాలిబాల్‌విభాగంలో కె.మహేష్, ఎస్‌కె. అమీర్,సిహెచ్ చందు, బాలబ్యాట్‌మింటన్ విభాగం నందు యం. రోహిత్, పి.శివ కార్తీక్, ఆఫ్రోజ్, హనీష్, , 14 సంవత్సరాల లోపు విభాగంలో వాలిబాల్ నందు ఎస్‌కె అఖిల్, కె. దినేష్,బాల్‌బ్యాడ్మింటన్ నందు ఎస్‌కె అఖిల్, సిహెచ్ పాపయ్య, కె. దినేష్, షటిల్ బ్యాట్‌మింటన్ నందు ఎస్‌కె అఖిల్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ. దయకర్ తెలిపారు. ఈ పోటీలలో వ్యాయమ ఉపాధ్యాయులు రమష్, యం.ధశయ్యలు వున్నారు.

## రబిలో చిరుధాన్యాల సాగుకు హెక్టార్‌కు రూ.6 వేల రాయితీ

**రాపూరు, నవంబరు 8 ప్రభాతవార్త**ఈ రబీ సిజన్‌లో చిరుధాన్యాలు సాగు చేసుకునే రైతులకు హెక్టార్‌కు రూ. 6 వేల రాయితీ ఇవ్వనున్నట్లురాపూరు మండల వ్యవసాయాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిరుధాన్యాలు అయిన సజ్జలు, జోన్నలు,మొక్కజోన్నలు, రాగి, కోర్రలు, అందు కోర్రలు, వరిగలు,సాములు పంటలను సాగు చేసుకునే రైతులకు సస్యరక్షణకింద రసాయినక మందులు, పనిముట్లు, సూక్ష్మ పోషకాలు కోరకు, బయో ఫర్టిలైజర్లకు, క్షేత్రదినోత్సవం మొదలైనవాటికి ఈ మొత్తం రైతుల అకౌంట్‌లలో జమ చేయడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన అన్ని ఇన్‌పుట్స్,కిసోక్ ద్వారా రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బంది ద్వారా నమొదు చేయించుకోని,తదుపరి ఇందుకు సంబందించిన అన్ని బిల్లులు రైతులు సెకరించుకోని వుండాలన్నారు. వీటిని వ్యవసాయ సిబ్బంది ఉన్నతాధికారులకుపంపి తదుపరి రూ. 6 వేలు రైతుల అకౌంట్‌లలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## గడపగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**చేజర్ల,నవంబర్8,ప్రభాతవార్త:** చేజర్ల మండలం మాముడూరులో ఈనెల 10న జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని చేజర్ల ఎంపిడిఓ ఎన్.వి జయలలిత పేర్కొన్నారు. 10వ తేదీ మధ్యాహ్నం 2.30గంటలకు ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో , ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ గ్రామ సభను నిర్వహిస్తామన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు సచివాలయంలో జరగనున్న సర్వసభ్య సమావేశానికి హాజరై సమస్యలపై చర్చించేలా కృషి చేయాలన్నారు .

## విద్యార్థులకు నాసా కిట్స్ అందజేత



**నెల్లూరు,నవంబరు8 ప్రభాతవార్త-విద్య** ఇటీవల నిర్వహించిన నాసా పోటీల్లో విజేతలైన నగరంలోని స్థానిక వనంతోపు సెంటర్‌లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు మంగళవారం శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం కొండారెడ్డి నాసాకిట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థి దశలో ప్రయోగాలకు ఎంతో ఆవశ్యకత ఉందన్నారు. తమ విద్యార్థులు 28మంది సానా పోటీల్లో ఎంపికై 4 ప్రాజెక్టులకు పనిచేయటం సంతోషదాయకమన్నారు. వీరికి నాసా కిట్స్‌ను నేడు బహూకరించటం జరిగిందన్నారు. వీరు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.కల్పన, ఇన్‌చార్జ్ ఆంజనేయులు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలి



**వింజమూరు,నవంబర్8,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలోని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలందించాలని , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని సచివాలయం-2, -3సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో ప్రతిరోజూ వచ్చే అర్జీల వివరాలు , పరిష్కారాల గురించి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పనిచేసి ప్రజల వద్దనుండి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రజలకు అవగాహనకల్పించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కావలి ఆర్‌డిఓ శీనానాయక్, ఎంపిఇఓ స్వరూపరాణి, ఇన్‌చార్జ్ తహసిల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న మాలకొండ హుండీల లెక్కింపు

**వలేటివారిపాలెం నవంబరు 8, ప్రభాతవార్త** ఈ నెల 11వ తేదీన మాలకొండ శ్రీమాల్యాద్రిలక్ష్మీనంసింహ స్వామి ఆలయ హుండీలను లెక్కించనున్నారు.స్వామివారికి భక్తులు తమ తమ మొక్కుబడులు, కానుకలు, పిడికిటిరూకలు,నిలువుదోపిడీలను సమర్పించు నిమిత్తం సుమారు 37 హుండీలను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిఉన్నారు.ఇవి మూడు నెలలకొకసారి అనగా 11,12 శనివారాలలో ఈ హుండీలు నిండడం,వాటిని లెక్కించడం ఆనవాయితీ.ప్రతిసారి లెక్కింపు అనంతరం నగదు, బంగారం,వెండి, విదేశీ కరెన్సీని భక్తులు హుండీలలో స్వామివారికి సమర్పిస్తుంటారు.ఇందులో బాగంగానే ప్రస్తుతం భక్తుల కానుకలతో నిండాయి. దీంతో ఈ హుండీలను ఆలయ కమీషనర్ కె.బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లెక్కించడానికి ఏర్పాటుచేశారు. కొండపైన సుమారు 30మంది సిబ్బంది, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి



**నెల్లూరురూరల్, నవంబరు 8 ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని 1, 2, 12 డివిజన్లలో వనసంరక్షణ కార్యక్రమంలో భాగంగా మేయర్ స్రవంతి, కమిషనర్ హరితతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కలను పెంచడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. వన సంరక్షణ - మన సంరక్షణ అన్న నినాదంతో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వం వన సంరక్షణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జానా నాగరాజు, పడిగనేటి రామ్మోహన్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధన్వంతరి నాయిబ్రాహ్మణ, గ్రామీణ వైద్యుల సంఘ సమావేశం



**నెల్లూరు నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని విజయమహల్ గేటు సమీపంలో ఉన్న ఆపిల్ స్కాన్ సెంటర్‌లో నెల్లూరు జిల్లా ధన్వంతరి నాయిబ్రాహ్మణ, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు డిఎమ్.రత్నకుమార్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కొచ్చర్ల.గోవిందుస్వామిలు మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయడానికి సంఘం అనేక సేవా కార్యక్రమాలు చేయడంలో గత నెల 23 తారీఖున ధన్వంతరి జయంతి ఉత్సవాలు విజయవంతమైన సందర్భంగా దానిని పురస్కరించుకుని నేడు ఆ సంఘ నాయకులు, కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ధన్వంతరి జయంతి ఉత్సవాలు రోజున బుచ్చిరెడ్డిపాలెం పాత ఊరు ఇస్కపాలెంలో ఇద్దరు పేద కళాకారులకు ఇంటి సరుకులు అందిచడం జరిగిందన్నారు. నాయిబ్రాహ్మణ సోదరులకు ఉచిత వైద్యసేవలు అందరికి అందించడం లాంటి కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని వారు ఆ సమావేశంలో నిర్ణయించారు. ఈదర.శ్రీనివాసులు, వినుకొండ అనీల్, ఇనుకొండ.విజయభాస్కర్, జొన్నవాడ.సతీష్, ఆళ్ళూరి.శ్రీహరి, మోమిడి.నాగరాజు, మంగళపురి.శివ, దర్శిగుంట శ్రీరాములు, పొట్లూరి రామ్మోహన్ పాల్గొన్నారు.

## సౌదీలో స్వర్ణం సాధించిన అల్లూరు వాసి



**అల్లూరు , నవంబరు 8 ప్రభాతవార్త** సౌదీ అరేబియాలో ఇటీవల జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో అల్లూరు వాస్తవ్యుడు మెహబ్‌షా స్వర్ణ పతకం సాధించడంతో మంగళవారం అల్లూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. మా గ్రామానికి చెందిన షేక్ సాహిద్, షాకీరాల కుమారుడు మెహబ్‌షా సౌదీ అరేబియాలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణ పతకం, రెండు కోట్ల రూపాయల నగదు బహుమతి సాధించి భారతదేశానికి వన్నెతెచ్చాడని గ్రామస్తులు పేర్కొన్నారు. వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ స్వయం కృషితో ఇంతంటి స్థాయికి ఎదిగిన కుమారుడిని చూస్తుంటే ఆనందంగా వుందని, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవడంతో సంతోషంగా వుందని తెలిపారు. భారత ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు చేయూత నివ్వాలని తెలిపారు.

## అక్షరచైతన్యంపై అవగాహన



**కొండాపురం,నవంబర్8,ప్రభాతవార్త:** అక్షరచైతన్యంపై మంగళవారం ఎం.పి.డి. ఓ కార్యాలయంలో ఎ.ఓ శేషసాయి ఆద్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామా లలో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరచైత న్యం ద్వారా వారందరికి విద్యను అందించాలన్నదే ప్రభుత్వంయొక్క ముఖ్యవుద్దేశ్యమన్నారు.మీరు మీపరిధిలోని గ్రామాలలో విద్యను నేర్పించేందుకు వాలంటీర్లద్వారా అక్షరచైతన్యంద్వారా నిరక్షరా స్యులందరికి విద్య వచ్చేవిదంగా కృషిచేయాల న్నారు.అక్షరచైతన్యంలో కొండాపురం మండలాన్ని జిల్లాలో మొదటిస్తానంలో వుండేవిదంగా కృషిచేయాలని పిలుపుని చ్చారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళుగోళ శాంభవి ఆలయంలో తులసి మొక్కలు పంపిణీ



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త:** కావలి గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా కావలి వనితా లెజండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు తులసి మొక్కలు, మణిద్వీప వర్ణన పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కావలి వనితా లెజండ్స్ క్లబ్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి మాట్లాడారు. కార్తీక మాసంను పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామన్నారు. మహిళలను చైతన్యపరుస్తున్నామన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు భక్తిభావ పూజలతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు వారి ఇళ్లలో తులసి మొక్కను ఏర్పాటు చేసుకొని పూజిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో పయనించాలన్నారు. కావలి వనితా లెజండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు పెండ్యాల జ్వాలలక్ష్మికుమారి, బి.లక్ష్మి, జాయింట్ కార్యదర్శులు అమరా కామాక్షి, మట్టా పార్వతి, కనమర్లపూడి స్వర్ణలత, దేవి, సిద్దా సుకన్య, భువనగిరి సుస్మిత, అలవల సుజన, గుర్రం సుధ, గుర్రం అనూష, సుచిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్ల నియమాకం

**చేజర్ల, నవంబర్8,ప్రభాతవార్త:** మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్, ఆయాలకు నియామక పత్రాలను అందజేసినట్లు పొదలకూరు సిడిపిఓ మురగళ్ళ అనపూర్ణ పేర్కొన్నారు. నాగులవెలటూరు హెచ్‌డబ్ల్యులో అంగన్‌వాడీ కార్యకర్తగా జి.లీలమ్మ , కాకివాయి మెయిన్, మాముడూరు-2, పాడేరు అంగన్‌వాడీ హెల్పర్లుగా కె.బుజ్జమ్మ, ఎస్.మమత, ఎస్.కె.పర్వీన్‌లకు నియామకపు ఉత్తర్వులను మంగళవారం అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మల్లా జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో ఆలయాల మూత










## అక్షర చైతన్యం రెండవ దశపై శిక్షణ



**బిట్రగుంట, నవంబరు 8 ప్రభాతవార్త:** బోగోలు ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం ఎంపిడివో గోవిందరావు ఆధ్వర్యంలో అక్షర చైతన్య కార్యక్రమం రెండో దశపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని సచివాలయాల విద్య, సంక్షేమం, మహిళా పోలీస్ కార్యదర్శులకు అక్షర చైతన్యం వాచకాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మానస పుత్రిక అయిన అక్షర చైతన్య కార్యక్రమాన్ని ఇప్పటికే గుర్తించబడిన నిరక్షరాస్యులను నూటికి నూరు శాతం అక్షరాస్యులుగా చేసేందుకు సంక్షేమం, మహిళా పోలీస్ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లను పూర్తిగా భాగస్వామ్యం చేయాలని అలాగే జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా అన్ని సచివాలయాలలో ప్రతి నిరక్షరాస్యుడుచే ఒక మొక్కను నాటించి దానిని సంరక్షించే బాధ్యత వుండేలా ప్రేరేపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో జయంతిబాబు, వయోజన విద్యాశాల పర్యవేక్షకులు ఓ.నారాయణరావులు పాల్గొన్నారు.

## గ్రహణంతో ఆలయాల మూత



**కోవూరు, నవంబరు8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రధాన ఆలయాలు ఉదయం 9 గంటలకే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మూసివేశారు. మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఈ కార్తీక మాసంలో ఎప్పుడూ భక్తులతో కిటకిటలాడే ఆలయాలన్నీ 9 గంటల కల్లా నిర్మాణుష్యంగా మారాయి. రాత్రి 6 గంటల పైన ఆలయ శుద్ధి చేసి 7 గంటలకు భక్తులకు దర్శనమిస్తామని శివాలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య తెలిపారు.

## జెండాదిబ్బ ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు



**సంగం నవంబర్ 8 ప్రభాతవార్త:** సంగం మండలంలోని జెండాదిబ్బ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమికి సర్వేయర్ శోభన్‌బాబు హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మల్టిఫరపస్ గౌడైన్ కోసం ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జెండాదిబ్బలో 37 సెంట్లు ప్రభుత్వ భూమి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సుధాకర్, వైసిపి నాయకులు కరకంబాకం శంకరయ్య, ఉపసర్పంచ్ గుర్రం నరేష్ , తదితరులున్నారు.

## వైద్యులు సలహాలు, సూచనలు పాటించాలి



**కోవూరు, నవంబరు8 ప్రభాతవార్త :** కోవూరు మండలం పెళ్లకూరు కాలనీలోని గ్రామ సచివాలయం-2 ప్రాంతంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన 125 మంది రోగులను పరీక్షించి వారికి సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఈ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. ప్రజలు కూడా వైద్యుల సలహాలు, సూచనలు పాటించి ఆరోగ్య సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి చందన, గ్రామ సచివాలయ ఉద్యోగులు , ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన వ్యవసాయ కార్మిక 19 వమహాసభలు



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గ్రామంలో సుందరయ్య కళావిజ్ఞాన కేంద్ర నందు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం 19 వ మహాసభలు మంగళవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సభలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతు దేశంలో గాని రాష్ట్రంలో గాని వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉందని అన్నారు. వీరికి ఎలాంటి హక్కులుగాని, చట్టాలు గాని లేవకపోవడం బాధాకరమని అన్నారు. పాలకులు కేవలం సంక్షేమం పేరట పథకాలు కల్పించి బిక్ష వేస్తున్నారని విమర్శించారు. కనీస వేతనాలు గాని ,రోజువారి కూలీలుగాని పాలకుల విధివిధానాలలో భాగంగా నిర్ణయించకపోవడం దారుణమని అన్నారు. నవరత్నాలలో భాగంగా భూ పంపీణి సగటు కూలీ కనీస వేతనాలు నిర్ణయించి వుంటే సామాన్యుడు హర్షించదగ్గ విషయమని అన్నారు. వ్యవసాయ కార్మికుల శ్రమ, శక్తి, సంపదకు విలువలు దక్కిననాడే వారి హక్కులకు భంగం కలగదని అన్నారు. రాబోయే రోజులలో సమగ్రవ్యవసాయచట్ట సాధన కోసం వ్యవసాయ కార్మికులందరు కలిసి ఒ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ ఉద్యమానికి అఖిలపక్షాలను కలుపుకొని సంఘటిత కార్మికులను కలుపుకొని పోరాడతామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 11576 దరఖాస్తుల స్వీకరణ



**కోవూరు, నవంబరు8 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి సోమవారం నాటికి కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి 11576 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. ఫారం-18కి సంబంధించి 7124 ఆన్‌లైన్‌లోనూ, ఆఫ్‌లైన్‌లో 4452, ఈఆర్ఎంఎస్ ద్వారా 630 దరఖాస్తులను ఐదు మండలాల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు. మొత్తం వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో పొందు పరచడం జరిగిందన్నారు.

## ధన్వంతరి జయంతికి పలువురికి సత్కారం



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త:** నాయీ బ్రాహ్మణ కులదైవం భగవాన్ ధన్వంతరి నారాయణ స్వామి జయంతి సందర్భంగా కావలి పట్టణ 39వ వార్డులోని సాయిబాబా ఆలయంలో మంగళవారం జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ కుల పెద్దల్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత శ్రీను మాట్లాడారు. ప్రపంచ మొట్టమొదటి వైద్యులు ధన్వంతరి నారాయణ నాయీ బ్రాహ్మణ కావడం తమకెంతో గర్వకారణమన్నారు. ఆయనకి పూజలు చేసి నాదస్వర కచ్చేరితో పాటు శాక్సోఫోన్ కచ్చేరిని జరపడం జరిగిందన్నారు. నాయీ బ్రాహ్మణులలో పలు వృత్తులు చేస్తున్న కుల పెద్దల్ని సత్కరించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పాతపాలెం మాల్యాద్రి, అన్నలూరు సురేష్, ఆర్‌యంపి అసోసియేషన్ మాధవరావు, ఎపి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కలవకూరి ధనమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త:** కావలి మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య డిమాండ్ చేశారు. కావలి పట్టణ షాదీమంజిల్‌లో కావలి మున్సిపల్ వర్కర్స్ 3వ మహాసభ మంగళవారం జరిగింది. ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఎన్నికల హామీల్ని గద్దెనెక్కిన తర్వాత జగన్‌రెడ్డి నెరవేర్చకపోవడం దుర్మార్గమన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరం కావస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యల్ని పట్టించుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.కె.రెహానాబేగం మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. రానున్న రోజులలో కార్మికుల సమస్యలపై ఐక్యపోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కుల్ని కాలరాసే విధంగా వున్నాయని దుయ్యబట్టారు. ఈ సభలో యుటిఎఫ్ నాయకురాలు బి.శ్రీదేవి, సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్య, టి.సుబ్బరాయశర్మ, వై.రవి, డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహ, వై.కృష్ణమోహన్ తదితరులు పాల్గొని మాట్లాడారు. 21 మందితో నూతన కమిటీ.కావలి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 21 మందితో నూతన కమిటీని ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా పసుపులేటి పెంచలయ్య, అధ్యక్ష, కార్యదర్శులుగా తురక శీనయ్య, బిడదల మహేష్, కార్యదర్శివర్గంలో కావలి ఏసు, మందా భాస్కర్, పి.జేమ్స్, ఒంగోలు రమేష్, కె.శివ, కోటయ్య, పి.చిన్నమ్మ, రాజ్యలక్ష్మి, మహేశ్వరి, అనూరాధ తదితరులను ఎంపిక చేశారు.

## జీవో నెంబరు 52ను రద్దు చేయాలి



**నెల్లూరు టౌన్, నవంబరు 8, ప్రభాతవార్త:** నెల్లూరు దర్గా మిట్టలోని హోటల్ కళ్యాణరామయ్యలో మంగళవారం జిల్లా ఎన్‌టిఎఫ్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం గత నెల 19వ తేదీన విడుదల చేసిన జీవో నెంబరు 52లో బోయ, బెంతూ, ఒరియా బీసీ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఉద్దేశంతో విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్యామ్యూల్ ఆనంద్‌కుమార్‌ను నియమించిన విషయం తెలిసిందేనన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ సోమవారం జరిగిన మహా ధర్నాను విజయవంతం చేసిన జిల్లా నాయకులను అభినందించారు. అలాగే జిల్లా బిసి కులాలను గిరిజన జాబితాలో చేర్చవద్దని జరగబోయే దేశంలో వారి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని జిల్లా నాయకులకు పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలో గిరిజనులకు ఏ సమస్య వచ్చినా ఎన్‌టిఎఫ్ వారికి అండగా నిలబడాలని కోరారు. జిల్లాలో ఎన్‌టిఎఫ్ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ దాసరి పోలయ్య, ప్రధాన కార్యదర్శి చౌటూరు శీనయ్య, ఉపాధ్యక్షులు కొమరగిరి దయాకర్, యువజన విభాగం కార్యదర్శి యాకసిరి లోకేసాయి, బి.నాగేశ్వరరావు, గోల్కొండ చాముండి, చౌటూరు మురళీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలో చేరిన వారు జనసేన కార్యకర్తలు కాదు



**ఇందుకూరుపేట నవంబర్ 8 ప్రభాతవార్త:** ఇందుకూరుపే మండలంలో నిడుముసులి గ్రామంలో వైసిపిలో చేరిన వారు జనసేన కార్యకర్తలు కాదని జనసేనపార్టీ కన్వీనర్ గుడి హరికుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు వైసిపిలో చేరిన వారికి మాకు ఎటువంటి సంబంధం లేదని వారికి సభ్యత్వం కూడా లేదని స్పష్టం చేశారు. వైసిపి సానుభూతి పరులకు కండువాలు కప్పి వారినే పార్టీలోకి చేర్చుకొని జనసేన పార్టీ కార్యకర్తలు అని చెప్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. వైసిపి పార్టీ ఉనికిని కోల్పోతున్న తరుణంలో జనసేన పార్టీ ఎదుగుదల చూసి ఓర్చుకోలేక ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని వైసిపి నాయకులు ఇటువంటివి మానుకోవాలని వారు హితవు పలికారు. పవన్‌కళ్యాణ్ దేశంలో ఏపార్టీకి లేని విధంగా ఆదార్ అనుసంధానంతో సభ్యత్వ కార్యక్రమాన్ని తలపెట్టి కేవలం 5 వందల రూపాయాలకే 5 లక్షల భీమా అమలు చేశారని వారు ప్రశంసించారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. జనసేన నాయకులు ఎవ్వరు అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మోహన్‌రెడ్డి, మాదవ్‌రెడ్డి, నాగులు, వెంకయ్య, సుమన్, వెంకి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దుకాణాలలో ప్లాస్టిక్ వాడకంపై కమీషనర్ తనీఖిలు



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త:** బుచ్చిరరెడ్డిపాలెంలోని పలు దుకాణాలలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆఖస్మిక తనీఖిలు చేశారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే హోటల్స్‌లో కూడా తనీఖిలు చేశారు. ఫ్రిజిలలో ఉన్న ఆహార పదార్ధాలు పరిశీలించి కొన్ని చోట్లు నిలువ వున్న ఆహార పదార్ధాలు స్వాధీనం చేసుకుని మున్సిఫల్ వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్లాస్టిక్ మహమ్మారిని ప్రారదోలి ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఇకపై ప్లాస్టిక్ కవర్‌లు వాడితే 5 వందల నుండి 5 వేల వరకు జరిమానా వేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## అంగన్‌వాడీ టీచర్లకు నియామకపత్రాలు అందజేత



**కలువాయి నవంబర్ 8 ప్రభాతవార్త:** కలువాయి మండలానికి చెందిన ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లకు మంగళవారం సిడిపిఓ అన్నపూర్ణమ్మ నియామక పత్రాలు అందజేశారు. పొదలకూరు ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని కలువాయి మండలానికి సంబంధించి చింతలాత్మకూరు, రామన్నగారిపల్లి అంగన్‌వాడీ టీచర్లపోస్టులకు ధరఖాస్తులు చేసుకోగా ఇంటర్వ్యూల అనంతరం చింతలాత్మకూరుకి కొండూరు హేమలత, రామన్నగారిపల్లికి తోటకూర సునీతను నియమించినట్లు సిడిపిఓ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా నియామకమైన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆమె పలు సూచనలు అందించారు.

## ఉదయగిరి లో ఆలయాలు మూసి వేత



**ఉదయగిరి నవంబర్ 8 ప్రభాతవార్త:** బారదేశంలో పాక్షిక చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయగిరి మండలంలోని ఆలయాలను మూసి వేశారు. కార్తిమాసం సందర్భంగా నిన్న, మొన్నటి వరకు భక్తులతో కళకళలాడిన దైవక్షేత్రాలు మంగళవారం వెలవెలపోయాయి. ఉదయిగిరి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన ఘటిక సిద్దేశ్వరాలయం ,రామయ్యస్వామి ఆలయం, లింగాలదొన, ఎర్రవల్లిగడ్డ కాశీనాయున, జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న ప్రాచనీమైన శైవక్షేత్రమైన బైరవకోన వాటితోపాటు స్ధానికంగా ఉన్న చిన్నపాటి ఆలయాలు సైతం మూసివేశారు. చంద్రగ్రహణం వీడిన తరువాత ఆలయాల సంప్రోక్షణ అనంతరం బుదవారం తిరిగి ఆలయాలు తెరవనున్నట్లు ఆయా ఆలయాల అర్చకులు తెలిపారు. ఉదయగిరి ప్రాంతంలో చంద్రగ్రహణం తిలకించేందుకు విద్యార్ధులు, యువకులు వేచి చూశారు. చంద్రగ్రహణం కావడం వల్ల ఎలాంటి పరికరాలు లేకుండా సాధారణంగానే చంద్రగ్రహణం తిలకించడం జరిగింది.

## కామాక్షితాయి ఆలయం మూసివేత



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త:** భారతదేశమంతా పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి ఆలయాన్ని మూసివేశారు. మంగళవారం నిత్యకైంకర్యములు నిర్వహించి ఉదయం 9 గంటలకు ప్రధాన ఆలయంలోని శ్రీవార్ల సన్నిధిలో తలుపులు, ప్రధాన తలుపులు శాస్త్రోక్తంగా మూసి వేశారు. ఆలయంలోని శ్రీతారకేశ్వరస్వామి, శ్రీకాశీ అన్నపూర్ణాదేవి, నవగ్రహాలు, ప్రాకార దేవత సన్నిధిలు అన్ని దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో అర్చకులు, వేదపండితులు, పురోహితులు శాస్త్రోక్తంగా మూసి వేశారు. బుధవారం ఆలయం శుద్ధి, సంప్రోక్షణ చేసి స్వామి, అమ్మవార్ల పునః దర్శనం కల్పించడం జరుగుతుందని చెప్పారు.

## కాలువలు ఇలా మరి సాగునీరెలా



**జలదంకి, నవంబర్8, ప్రభాతవార్త:** మండలంలో రైతన్నకు అన్నీ కడగండ్లే భూమిలో విత్తనం పడ్డప్పటినుంచి వారికి దిగాలు తప్ప ఏరోజు సంతోషంగా వున్న పాపాన పోలేదు. ప్రస్తుత రబీసీజన్‌లో సాగునీటికి ఎలాంటి డోకాలేన్నప్పటికి అవి కయ్యలలోకి చేరేటప్పటికి గగనమైపోతుందని కర్షకులు చెమటోట్యాల్సి వస్తుందని బావురు మంటున్నారు .చినక్రాకబా ్యలన్సింగ్ రిజర్వా యర్‌నుంచి క్రిందిప్రాంతాలకు నీరందించే సోమసిల మేజర్, మైనర్‌కాలు వలతోపాటు, రిజర్వాయర్ పైబాగంలో వుండే కాలువలు దుస్థితిలో మగ్గుతున్నాయి. అలాగే చెరువుల కిందవుండే పంటకాలువలు మరీ అద్వాన్నంగా వున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. హనుమకొండపాళెం, బ్రాహ్మణక్రాక, గౌరవరం మేజర్, తదితర కాలువలతోపాటు ఫీల్డ్ చానల్స్ అన్నీ పూడిపోయి గడ్డిపట్టి పిచ్చిమొక్కలతో నిండివున్నాయని మండల రైతాంగం వేదనగావుంది. కనీసం కాలువల మొదట పొలాలనుంచి, చివరవర చివరాయకట్టు వరకు నీరు సాఫీగాపారే పరిస్తితిలేదు. గంటలతరబడి శ్రమిస్తేకాని కయ్యలలోకి నీరు చేరడంలేదని వారు బావురుమంటున్నారు. నారుమడులకే ఇలావుంటే రేపు దుక్కిల సంగతేంటోనని వారు దిగాలు చెందుతున్నారు. కనీసం కాలువల అద్వాన్న స్తితిపై అటు అధికారులు కాని, ఇటు నాయకులుకానీ ఎవ్వరుకూడా దృష్టిపెట్టిన దాఖలాలు లేవని వరంటున్నారు. ఎన్నిసార్లు సంబందిత అదికారు లకు నేతల దృష్టికి తీసుకుపోయినా చెవిటివాని ముందు శంకమూదినట్లు వుందని రైతులు పెదవివిరుస్తున్నారు. ఇక మాతిప్పలు మేము పడాల్సిందేనన్నట్లు ఆయా కాలువలపరిధిలోని రైతులు చందాలువేసుకొని కొంతవరకు శుభ్రంచేసుకుంటుండడం కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబందిత అదికారులు స్పందించి నాట్లు టయానికైనా కాలువలపై దృష్టిసారించి మరమ్మత్తులు చేయించి సాగునీటి కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

## బదరీలకు దుస్తులు,బోజనం పంపిణీ



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త** దివగంత ఉపాధ్యాయుడు,యుటిఎప్ నాయకుడు గుంటూరు వెంకట్రావ్ ప్రధమ వర్ధంతి పురస్కరించుకొని ఆయన సతీమణి రేవూరు బిసి హాస్టల్ సంక్షేమాధికారిణి మల్లీశ్వ రీ, కుమారుడు రేవంత్,అల్లుడు పూర్ణచంద్ర,కుమార్తె రూపాదేవి బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రగతీచారిటీస్ బదరీల పాఠశాలలో విద్యార్ధులకు దుస్తులు,బోజనం పంపీణి చేశారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి స్వ యంగా బోజనాలు వడ్డించారు.విద్యార్ధులు సంతృప్తికరంగా బోజనం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ నగెళ్ళ ప్రకాష్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.










## చంద్రగ్రహణం కారణంగా మూతబడ్డ కొండబిట్రగుంట ఆలయం



**బిట్రగుంట, నవంబరు 8 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వ రస్వామి దేవస్థానాన్ని మంగళవారం పాక్షిక చంద్రగ్రహణం కార ణంగా మూసివేశారు. ఇంకా మండలంలోని దేవాలయాలు కూ డా మూతవేసినట్లు ఆలయ కమిటీలు తెలిపాయి. గ్రహణం వీ డిన తర్వాత సంప్రోక్షణ అనంతరం బుధవారం ఉదయం నుండి భక్తులు సందర్శించేందుకు తెరిచి వుంటాయని తెలిపారు.

## దుకాణాలలో ప్లాస్టిక్ వాడకంపై కమీషనర్ తనీఖీలు



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెంలోని పలు దుకాణాలలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆఖస్మిక తనీఖీలు చేశారు.ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే హోటల్స్‌లో కూడా తనీఖీలు చేశారు.ఫ్రిజిలలో ఉన్న ఆహార పదార్థాలు పరిశీలించి కొన్ని చోట్లు నిలువ వున్న ఆహార పదార్థాలు స్వాధీనం చేసుకుని మున్సిఫల్ వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్లాస్టిక్ మహమ్మారిని ప్రారదోలి ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఇకపై ప్లాస్టిక్ కవర్‌లు వాడితే 5 వందల నుండి 5 వేల వరకు జరిమానా వేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## పేద ప్రజలకు మంచి వైద్యం అందించి పేరు తెచ్చుకోవాలి !



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త** కావలి ఏరియా వైద్యశాలలో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం కావలి ఏరియా వైద్యశాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వైద్యశాలకు వస్తున్నారన్న సమాచారంతో వైద్యులు, సిబ్బంది అలెర్ట్‌గా వ్యవహరించారు. వైద్యశాలలోని రిజిష్టర్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించి పలు సూచనలు అందజేశారు. రోగుల్ని పరామర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏరియా వైద్యశాల లక్ష్యాలను అధిగమిస్తూ పనిచేయాలన్నారు. ఫిర్యాదులు అందకూడదన్నారు. పేదలకు అంకితభావంతో వైద్య సేవలు అందించిన నాడు ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. 16 కోట్ల రూపాయల వ్యయంతో కావలి ఏరియా వైద్యశాలను వసతులతో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రానున్న ఫిబ్రవరి మాసం లోగా నూతన భవన నిర్మాణం పూర్తవుతుందన్నారు. కావలి ఏరియా వైద్యశాలలో ప్రసూతి విభాగం బాగా పనిచేస్తుందని కితాబు ఇచ్చారు. ఎక్కువ శాతం ఆపరేషన్లు లేకుండా సాధారణ కాన్పులు చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ప్రజలు కావలి ఏరియా వైద్యశాల సేవల్ని అందుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు క్రింద ప్రభుత్వ విద్యాలయాలు అభివృద్ధి జరిగాయన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. కావలి నియోజకవర్గంలోని అల్లూరు, కావలి ఏరియా వైద్యశాల అభివృద్ధికి 27 కోట్ల రూపాయలను జగనన్న విడుదల చేశారన్నారు. తల్లిబిడ్డ సంరక్షణకు నగదు అందజేస్తున్న ఘనత జగన్‌కు దక్కిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కావలి ఏరియా వైద్యశాలలో అన్ని వసతులతో పాటు అన్ని స్పెషాలిటీ వైద్యులు వున్నారన్నారు. ఈ వైద్యశాలలో ఇంకా వైద్యుల్ని నియమిస్తామన్నారు. కావలి నియోజకవర్గంలోని పేద ప్రజలు ఈ వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ వైద్యం ఈ ఏరియా వైద్యశాలలో అందుతుందన్నారు. ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్, ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావు,ఆర్‌యంవో డాక్టర్ ప్రసాద్,ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ బాధ్యులు, రెడ్‌క్రాస్ బాధ్యుడు సేవాతత్పరుడు కలికి శ్రీహరిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ విడుదల



**వింజమూరు,నవంబర్8,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గ్రామస్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శాప్ జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జగనన్న క్రీడా సంబరాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు సిహెచ్‌సి ప్రారంభానికి వచ్చిన సందర్భంగా సెట్నల్ సిఇఒ పుల్లయ్య, కోచ్ యతిరాజు , చందు , ఉదయగిరి నియోజకవర్గ క్రీడాసంబరాల ఇన్‌చార్జ్ పి.డి ప్రభాకర్‌రెడ్డిలు ఎమ్మె ల్యేను కలిసి జగనన్న క్రీడా సంబరాలు 2022పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సెట్నల్ సిఇఒ పుల్లయ్య మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ ఉదయగిరి నియోజకవర్గ స్థాయి క్రీడా జట్ల ఎంపికలను 9,10,11 తేదీల్లో వింజమూరులోని జిల్లా బాలుర ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతాయన్నారు. 9న అథ్లెటిక్స్ విభాగంలో అండర్14, 17బాల బాలికలకు వేరుగా జరుగుతాయన్నారు. 10న అండర్ 14,17 బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్ , బాల్‌బాడ్మింటన్ విభాగాల్లో ఎంపిక జరుగుతుం దన్నారు. 11న అండర్ 14,17 బాలబాలికలకు యోగా, టెన్నికాయిట్ , షెటిల్‌బ్యాడ్మింటన్ క్రీడల్లో ఎంపిక నిర్వహిస్తారన్నారు. కబడీల్లో అండర్ 14 బాలురు 51కేజీలు, బాలికలు 48కేజీలు, అండర్ 17 బాలురు 57కేజీలు, బాలికలు 53కేజీలు బరువు విభాగాలుంటాయన్నారు .ఎంపికలు ఎస్‌జిఎఫ్ నిబంధనల మేరకు జరుగుతాయన్నారు. కావున ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ఇన్‌చార్జ్ పిడిలు ముందుగా క్రీడల్లో పాల్గొనే బాలబాలికల వివరాలను అందించాలన్నారు .

## అంగన్‌వాడీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



**( వేగూరు) కోవూరు, నవంబరు8 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేలా పలు వినూత్న పథకాలను అమలు చేస్తున్నారని, వాటిని పూర్తిగా అమలు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దేలా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చొరవ తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం లో భాగంగా మంగళవారం ఇందుకూరుపేటకు సంబంధించిన ఐదు మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు సూపర్‌వైజర్లగా పదోన్నతి నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని వారు పూర్తి స్థాయలో సద్వినియోగం చేసుకుని బాధ్యతగా విధులు నిర్వహిం చాలని సూచించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని అంగ న్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ప్రథమ స్థానంలో ఉంచేలా చొరవ తీసుకోవాలని ఆకాంక్షించారు.

**- 60 నిమిషాల్లో ఆరోగ్య శ్రీ కార్డు** అర్హత కలిగిన ఓ కుటుంబానికి నేటి వరకు ఆరోగ్య శ్రీ కార్డు రాలేదు. మంగళవారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి దృష్టికి ఆ కుటుంబం తన బాధను తీసుకువచ్చింది. ఆరోగ్య శ్రీ కార్డు లేకపోవడంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. విషయం తెలుసుకున్న ఆయన ఎంపీడీవో దృష్టికి తీసుకురాగా గ్రామ సచివాలయం ద్వారా 60 నిమిషాల్లో ఆరోగ్య శ్రీ కార్డు అందజేసి ఆ కుటుంబంలో వెలుగులు నింపడం పట్ల వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఆత్మ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వ రలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి, ఏపీఎం వెంకటస్వామి, ఆర్ఐ రమణయ్య, నల్లపరెడ్డి రాజేంద్రరెడ్డి, నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి, జల జీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లుతదితరులు ఉన్నారు.

## ఆదర్శ హరిత నగరంగా తీర్చిదిద్దుదాం




**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 8, ప్రభాతవార్త:** జగనన్న హరిత నగరాలు కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యాప్తంగా మొక్కలు నాటి వాటి సంరక్షణతో ఆదర్శ నెల్లూరు హరిత నగరాన్ని తీర్చిదిద్దుదామని నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి ఆకాంక్షించారు. హరితనగరాలు కార్యక్రమంలో భాగంగా మంగవారం స్థానిక రూరల్ నియోజ కవర్గం 2వ డివిజన్ పెద్ద చెరుకూరు ప్రాంతంలో మొక్కలు నాటి సంరరక్షణా బాధ్యతలను స్థానికులకు అప్పగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యాన్ని సాధిం చేందుకు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న హరిత నగరాలు కార్యక్రమాన్ని నగరవ్యాప్తంగా విజయవంతం చేయాలని సూచించారు. పర్యావరణ హితానికై జాతీయ హరిత ట్రిబ్యునల్ నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ ఆచరించేలా చైతన్యం కలిగించాలని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్‌లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడానికి అవస రమైన అన్ని చర్యలను పటిష్టంగా చేపట్టాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కార్పొరేటర్ జానా నాగరాజు, రామ్ మోహన్‌రావు,ఎస్‌ఈసంపత్‌కుమార్, ఉద్యానశాఖ ఏడీ ప్రదీప్, డీఈలు శేషగిరిరావు, సురేష్, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలే మాకు శ్రీరామరక్ష



**కోవూరు, నవంబరు8 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన వారందరికీ అమలు చేస్తున్న పథకాలే తమకు శ్రీరామరక్ష అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం వేగూరు పంచాయతీ పరిధిలోని వేగూరు కండ్రిగ, వసంతపురం, సీతారామపురం, పల్లిపాలెం గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకం వలన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి ఏయే పథకాలు అందాయో పూర్తిగా తెలుసుకునేందుకు వీలు పడిందన్నారు. ఒక్కొక్క ఇంటిలో లక్ష రూపాయల నుంచి 10 లక్షల వరకు ఈ మూడేళ్ల కాలంలో నేరుగా వారివారి ఖాతాలో జమకావడం జరిగిందన్నారు. ఇది ఒక చరిత్ర అన్నారు. అంతే కాకుండా తాము స్వయంగా సందర్శించినప్పుడు అర్హత కలిగి ఉండి ఎవరికైనా ప్రభుత్వ పథకాలు రాకపోతే అటువంటి వారికి కూడా అందజేసేందుకు తామెంతో గర్వపడుతున్నామన్నారు.

**- ప్రతిపక్షాలు గల్లంతు** ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ పోతుంటే ప్రతిపక్ష పార్టీలు చంద్రబాబు నాయుడు, దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్‌లు, కొన్ని మీడియా సంస్థలు పని కట్టుకుని విమర్శలు చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నార న్నారు. ప్రజల ఆశీర్వాదంతో తమకు 151 సీట్లు వచ్చాయని, అప్పట్లో ముఖ్యమంత్రి ఉన్న చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక పూర్తిగా విఫలమయ్యాడన్నారు. అందరూ ఏకమై ఎన్నికల్లో పోటీ చేసినా వైసీపీ పార్టీకి 175 ఎమ్మెల్యే సీట్లు 25 పార్లమెంట్ సీట్లు కైవసం చేసు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు , పవన్‌కళ్యాణ్‌లు తమపై, తమ ప్రభుత్వంపై ఎన్ని విష ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇప్పటం గ్రామంలో రోడ్డు వెడల్పు చేస్తే గ్రామాభివృద్ధి జరుగు తుందని ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తుంటే జనసేన నేత పవన్‌కళ్యాణ్ డ్రామాలు ఆడుతూ అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటున్నాడని విమర్శించారు. ఆ డ్రామా ఆర్టిస్టుకు రావడం, పనికట్టుకుని ప్రభుత్వాన్ని విమర్శించడం ,వెళ్లిపోవడం తప్ప చేసేదేమీ లేదన్నారు. గతంలో ఇప్పటం గ్రామంలో జనసేన ఆవిర్భావ సభ ఏర్పాటు చేసినందుకు ఆ గ్రామ పంచాయతీకి 50 లక్షలు ఇస్తామని ప్రకటించినా నేటికీ ఒక్క రూపాయి కూఆ ఆ దత్తపుత్రుడు ఇవ్వలేదని పేర్కొన్నారు. కేవలం ప్రతిపక్షాలు కడుపుమంటతో తమ ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రిపైనా విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు కనుమరుగు అయిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఆత్మ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వరలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి, ఏపీఎం వెంకటస్వామి, ఆర్ఐ రమణయ్య, నల్లపరెడ్డి రాజేంద్రరెడ్డి, నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## ప్రజల దీవెనలు జగనన్న వైపు



**వింజమూరు,నవంబర్8,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల దీవెనలు జగనన్న వైపేనని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం మండలంలోని నందిగుంట గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గడపగడపకు వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నందిగుంట ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్లు వేయించాలని ఎమ్మెల్యేను కోరారు.స్పందించిన ఎమ్మెల్యే సిసి రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గడిచిన మూడున్నరేళ్ళ పాలనలో కులాలు, మ తాలు , ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజల హృదయాలను గెలిచాడన్నారు.ప్రతి గ్రామ పం చాయతీ పరిధిలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా రూపకల్పన చేశారు అర్హతే ప్రమాణంగా పార్టీలకతీతంగా పథకాలను అందిస్తున్నా రన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సిపిని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, ఎంపిడిఒ స్వరూపరాణి, ఎంఇఒ మాలకొండలరావ్, పిఆర్ ఎఇ తిరుమలయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వరప్రసాద్,మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రా జారావ్, నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కొండపల్లి రమేష్‌నాయుడు ,సూరం వినోద్‌రెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, ఎ.శ్రీనివాసు లురెడ్డి, సర్పంచ్ చిలకల ఖాజారెడ్డి, సోషల్ మీడియా కోకన్వీనర్లు లెక్కల సుధాకర్‌రెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు యాకసిరి భవాని, పల్లా పురుషోత్తం, గువ్వల మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి లక్ష భిల్వార్చన



**విడవలూరు నవంబర్ 8 ప్రభాతవార్త** మండలంలోని తుమ్మగుంట గ్రామంలో కారికపౌర్ణమి పుర స్కరించుకొని అయ్యప్పస్వామికి లక్ష భిల్వార్చన కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహిం చారు ఈకార్యక్రమం చైర్మన్ యర్రం రెడ్డి సుధాకర్‌రెడ్డి నేతృత్వం లో నిర్వహించారు ఈ సంద ర్బంగా ఆలయాన్ని పుష్పాలతో అత్యంత సుందరంగా అలకంరించారు.పెద్దఎత్తున అయ్యప్పస్వాములు,గ్రామస్తులు పాల్గోని భజనలు చేశారు. అనంతరం స్వామి వారికిపడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామిని పెద్దఎత్తున మాలలు వేసుకున్న స్వాములు దర్శించుకున్నారు.భాగంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు చంద్రశేఖర్‌స్వామి, వైసిపి నాయకులు ఒగునాగేశ్వరరావు,యర్రంరెడ్డి శ్రావణ్‌కుమార్‌రెడ్డి, శశికుమార్‌రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## ఎస్కార్ట్స్‌కు కిషోర్ రత్నం వితరణ



**కోవూరు, నవంబరు8 ప్రభాతవార్త :** కోవూరు లోని ఎస్కార్ట్స్ మానసిక, శారీరక విక లాంగుల కేంద్రా నికి మంగళవారం డాక్టర్ కిషోర్ రత్నం ఫ్యూచర్ వి జన్ పాఠశాల విద్యార్థులు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు కేంద్రం నిర్వాహకులు అరు ణకుమారి-రవి దంపతులకు అందజేశారు. ప్రిన్సిపాల్ దిలీప్‌కు మార్ మాట్లా డుతూ ఆన్యువల్ కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా తమ పాఠశాల విద్యా ర్థులు చిన్న వయస్సు నుంచి సేవాగుణం అలవరచడానికి హ్యాండ్స్ టూ హ్యాపీ నెస్ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్లు కృష్ణ కిషోర్, వాసంతి కిషోర్‌ల సూచనల మేరకు ఈ కేంద్రానికి క్రమం తప్పకుండా నిత్యావసర వస్తు వులను అంద జేస్తున్నామన్నారు. ఏవో సునీ ల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

